Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 194 | Friday : 11.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :194 | శుక్రవారం 11 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774



# బాబు అదిరిపోయే స్కెచ్

- మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు.
- చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు.
- జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు
- అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్
- అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది చంద్రబాబు ప్లాన్.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఏపీలో కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు. అందుకే చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. ఇప్పుడు తెలుగుదేశం విపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట ఇన్చార్జిల నియామకం పై దృష్టి పెట్టింది. 11చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడంతో అక్కడ టిడిపి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేయాలని చూస్తోంది. ఇంకోవైపు జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు ప్రారంభించింది. అయితే ఇక్కడ ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలపై దూకుడు ప్రదర్శించకుండా.. సమన్వయంతో వ్యవహరించే వారికి ఇన్చార్జులుగా నియమించాలని చూస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాలు తీసుకుంటోంది.జనసేన తో పాటు బిజెపి గెలిచిన చోట్ల వైసిపి క్యాడర్ పెద్ద ఎత్తున చేరింది. అయితే వారితో ఎన్నికల సమయంలో ఇబ్బందులు తప్పవు. అందుకే క్షేత్రస్థాయిలో బలమున్న టిడిపి క్యాడర్ను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే టిడిపి అధినేత చంద్రబాబు మంచి ఆలోచన చేశారు. అక్కడ జనసేన, బిజెపి ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే వారికి ఇంచార్జ్ పదవులు కట్టబెట్టనున్నారు. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో వర్మ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. అయితే అదే నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం పెద్ద ఎత్తున జనసేనలో చేరింది. వారు అప్పటి సీన్ క్రియేట్ చేసుకున్నారు. దానినే ప్రశ్నిస్తున్నారు వర్మ. అయితే అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్. అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది చంద్రబాబు ప్లాన్. అందుకే ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే.. సమర్థవంతమైన నేతలకి అక్కడ బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు - మిగతా3లో



## నా కుమారులను రక్షించండి..
## మహిళ వినతి.. స్పందించిన పవన్

- ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు
- మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి
- కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లిన పవన్
- మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలి

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్..
# ఇది నా బాధ్యత



- కొత్త చెరువు జెడ్పీ హై స్కూల్ ఆధునిక దేవాలయం.. జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రం
- ఆడ బిడ్డల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చా..
- రిజర్వేషన్‌లలో మహిళకు పెద్ద పీట వేశా
- నారా లోకేష్ విద్యా శాఖను ఏరికోరి మనస్ఫూర్తిగా తీసుకున్నారు
- ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేసే బాధ్యత తనది
- ఎవరైనా గంజాయి సాగు చేసినా అమ్మినా అదే వారికి చివరి రోజు
- గంజాయికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, పుట్టపర్తి**

రెండోసారి ఘనంగా మెగా పీటీఎం కార్యక్రమం జరుపుకోవడం ఒక చరిత్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్తచెరువు జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పీటీఎం సమావేశంలో సీఎం పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు పాఠం చెప్పారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కొత్త చెరువు జెడ్పీ హై స్కూల్ ఆధునిక దేవాలయమని.. జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రమని చెప్పుకొచ్చారు. ఇక్కడ చదుకున్న పూర్వ విద్యార్థులు తమ వంతుగా పాఠశాలను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. 'నా టీచర్‌ను ఎప్పుడూ మరిచిపోలేదు. 1978లో నేను ఎమ్మెల్యే అయ్యాను. రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ఏనాడు పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేదు. నారా లోకేష్ చదువు బాధ్యతను నా సతీమణి తీసుకుంది' అని తెలిపారు. ఆడ బిడ్డల కోసం ఎన్నో - మిగతా3లో



## 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు

- ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది
- వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు
- అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదు
- 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు.
- మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్



## సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా

- 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయన అన్నారు..
- నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదు
- రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదు
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య



## గుండెపోటు భయాలు.. ఆ ఒక్క ఆస్పత్రికే వేలమంది క్యూ!

- కర్ణాటక హసన్ జిల్లాలో 40 రోజుల వ్యవధిలో 23 మంది మరణించారు.
- దేశంలో నిత్యం ఏదో ఒక మూల హఠాన్మరణం ఘటన చోటు చేసుకుంటోంది
- హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టులతోనే వాళ్లు చనిపోతున్నారని డాక్టర్లు సైతం నిర్ధారిస్తున్నారు



## ఆ విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల్లో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్

- మంత్రి నారాయణ
- ఐఐటీ, నీట్‌లో అతి కొద్దిమార్కుల తేడాతో సీట్లు సాధించలేకపోయిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల్లో ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్
- ఈ ఏడాది 80 మంది విద్యార్థులకు కోచింగ్
- శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం

# చంద్రబాబు.. ఇంక మీ డ్రామాలు ఆపండి

- మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా రాతలు రాయడానికి, మాట్లాడటానికి సిగ్గు ఉండాలి?.
- చంద్రబాబు.. రైతులకు నిజంగా మీరు మేలు చేస్తే.. మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు?
- మీకు కొమ్ముకాస్తున్న ఎల్లోమీడియా మరింతగా దిగజారిపోయారు
- 2.2లక్షల ఎకరాల్లో 6.5 లక్షల టన్నుల పంట, 76 వేల రైతు కుటుంబాలకు చెందిన సమస్య ఇది
- గత 2 నెలలుగా మామిడి తోటల్లోనూ, ర్యాంపులవద్దా, ఫ్యాక్టరీల ముందు, పండిన పంటను కొనేవాడులేక రైతులు పారబోస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

రైతుల పక్షాన మేము నిలబడితే ఎల్లో మీడియా దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఏంటి? ఈ ఆంక్షలు ఎందుకు? అని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా రాతలు రాయడానికి, మాట్లాడటానికి సిగ్గు ఉండాలి?. చంద్రబాబు.. రైతులకు నిజంగా మీరు మేలు చేస్తే.. మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నిన్నటి బంగారుపాళ్యం పర్యటనపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా రైతుల విషయమై.. - మిగతా3లో



## ఈ టైంలో సవరణ ఎందుకు..

- బీహార్ ఓటర్ల జాబితా కేసులో సుప్రీం ప్రశ్న
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారు
- ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదు

## సాయి బాబా స్కూల్‌లో ఘనంగా

# మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 10:**
కుప్పం మునిసిపల్ పరిధిలో గల మోడల్ కాలనీలో గల సాయి బాబా స్కూల్ నం దు గురువారం మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సచివాల యఅధికారి సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు, సోము శేఖర్, టీచ ర్స్, యాస్మిన్, రజియా, అఖిలా, కరస్పాం డెంట్ రవికుమార్,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాల సుబ్రహ్మణ్యస్వామి ఆడి కృతిక

# ప్రచార గోడ పత్రికలు ఆవిష్కరణ



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 10:**
కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ కుసూరు గ్రామం వద్ద పెరిపల్లం శ్రీ బాల సుబ్ర హ్మణ్యస్వామి ఆడి కృతిక జాతర, కావడి చెల్లింపులు ప్రచార గోడ పత్రికలు ఆవిష్కరణ చేసిన ఆలయ కమిటీ సభ్యులు, నాయ కులు, చెక్కునత్తం మణి, కనకరాజు,దేవేంద్ర మునిరత్నం, సుందర్, నాగవేలు, తిమ్మప్ప, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 10:**
శ్రీకాళహస్తి పట్టణం పానగల్ నందు గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నకు ముఖ్య అతిథిగా తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాల పూర్వ విద్యార్థి నేనని గురువుల పట్ల భక్తిశ్రద్ధలతో విద్యను అభ్యసించాలని అదేవిధంగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుమూర్తి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సురేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి పురస్కరించుకుని గురువులను పూజించి, సన్మానించుకున్న బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 10:**
శ్రీకాళహస్తి గురుపూజోత్సవంసందర్భంగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు పాలేటి వెంకటేశ్వరరావు, భానుమతి గారులకు తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా నూతన వస్త్రాలు, పండ్లను ఇచ్చి పుష్పమాలను వేసి గురువులుచే ఆశీర్వచనాలు పొందారు. అలాగే శ్రీకాళహస్తి శుకబ్రహ్మ ఆశ్రమం పీఠదీపతులు ఆధ్యాత్మిక గురువులు శ్రీవిద్య స్వరూ పానందగిరి స్వామి దర్శించుకుని వారిని సత్కరించి వారి ఆశీస్సులు పొందారు.

## గురుపౌర్ణమి సందర్భంగా అన్న సమర్పణ కార్యక్రమం



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 10:**
శ్రీకాళహస్తి పట్టణం తేరు వీధిలోని దేవస్థాన బస్ షెల్టర్ నందు గురుపౌర్ణమికి సందర్భంగా జెడ్. పి. హెచ్ బాయ్స్ హైస్కూల్ 1994 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గురుపౌర్ణమి సందర్భంగా ఈ అన్న సమారాధన కార్యక్రమంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని మిత్ర బృందం వారు తెలియజేసారు. మొదట శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి నైవేద్యం హారతి సమర్పించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సుమారు ఈ అన్నదాన కార్యక్రమంలో 300 మంది పైగా భక్తులు పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమికి జెడ్. పి. హెచ్. ఎస్ 1994 టెన్త్ బ్యాచ్ఆత్మీయ మిత్రులందరి సహాయ సహకారాలతో దిగ్విజయంగా నిర్వహించబడుతున్నదని తెలిపారు. మహత్కర పుణ్య కార్యంగా భావించి ఎస్ఎస్సి 1994 మిత్ర బృందం అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 10:**
శ్రీకాళహస్తి పట్టణం నందు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సాదర స్వాగతం పలికిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ స్కూల్స్ ను, ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అభివృద్ధి చేయడమే మంత్రివర్యులు నారా లోకేష్ ఆలోచన విధానమని తెలిపారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి 20,000/- రూపాయలు పారితోషకం ప్రకటించిన ఎమ్మెల్యే బొజ్జల. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దాం : చల్లా బాబు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 10:**
కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం తలచే పేదరిక నిర్మూలన సమాజాన్ని నిర్మిద్దామని పుంగనూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్ర రెడ్డి అన్నారు ఈ మేరకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పుంగనూరు నియోజకవర్గస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పి4 కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయాలన్నారు పేద కుటుంబాలను దత్తత తీసుకున్న ధనవం తులు వారిని అన్ని రంగాల్లో ముందుకు తేవాలని విజ్ఞప్తి చేశారు ఎర్ర గంగనపల్లి లక్ష్మణ్ రాజు (ప్రతి రాజు) రాజులూరు సుదర్శన రాజు అదేవిధంగా కొత్తపల్లి డాక్టర్ సురేంద్రబాబు తెలుగుదేశం పార్టీ యువ నేత మాదిరాజు ప్రదీప్ రాజులు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను అభివృద్ధిలో తెచ్చే విధంగా ముందుకు వచ్చారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఇదే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా మార్గదర్శకులు ముందుకు వచ్చి సమాజ జనోదరణకు నడుంబించాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ కలిగిన వ్యక్తిగా ప్రపంచ దేశాలు ఆయనను కీర్తిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు అనంతరం కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు ఈ కార్యక్రమంలో పిడి రవి ఎంపీడీవో లీల మాధవి పుంగనూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తహసిల్దార్ పార్వతి పుంగనూరు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ఎంపీడీవోలు తహసిల్దార్లు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పండుగ రోజున అభిమాన హీరోకి గంగమ్మ ప్రసాదాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై10:**
గురు పౌర్ణమి పురస్కరించుకుని తన అభిమాన హీరోకి బోయకొండ గంగమ్మ ప్రసాదాలు అందించారు. చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పరికి దొనకు చెందిన తాతయ్య తన అభిమాన హీరో మంచు మోహన్ బాబు కు శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ప్రసాదాలను అందించాడు. తిరుపతి సమీపంలో గల ఎంబీయూ యూనివర్సిటీ నందు నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలకు తాతయ్యకు ఆహ్వానం అందింది దీంతో తన అభిమాన హీరో అయిన మోహన్ బాబుకు అమ్మవారి ప్రసాదాలు అందించడంతో ఆయన మహా ప్రసాదంగా స్వీకరించాడు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు అభిమానులు పాల్గొన్నారు

## పిల్లల భవిష్యత్తు కోసం ఒక అడుగు దొడ్డిపల్లి



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 10:**
చిత్తూరు జిల్లా దొడ్డిపల్లి యందు పిల్లల భవిష్యత్తు కోసం ఒక అడుగు ముందుకు కార్యక్రమాన్ని తల్లిదండ్రులు మరియు మరియు ఉపాధ్యాయులు మధ్య ఆత్మీయ సమావేశం జరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోలీస్ అధికారి సిఐ గ్రామ పెద్దలు పాల్గొని విజయ వంతంగా చేయడం జరిగింది.

## వైభవంగా మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 10:**
చౌడేపల్లి మండలంలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాలు వైభవంగా జరిగాయి శెట్టిపేట పంచా యతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమేకల చిన్నేపల్లిలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి నాయకురాలు విజయలక్ష్మి ప్రదీప్ రాజు హాజరై ప్రభుత్వం పాఠశాలల విద్యా ర్థులకు అందిస్తున్న తల్లికివందనం,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వే పల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర సామాగ్రి మొదలైన వాటిని సద్వినియోగం చేసు కొని విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేయస్తూ,తల్లిదండ్రులకు నిర్వ హించిన ఆటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడు తూ తల్లిదండ్రులు పాఠశాలను తరచూ సంప్రదిస్తూ విద్యార్థుల నమోదు, హాజరు పెంచుటలో మరియు పాఠశాల అభివృద్ధిలో భాగస్వా ములు కావాలని కోరడం జరిగినది.ఎస్ టి యు చౌడేపల్లి అధ్యక్షు లు లింగమూర్తి మాట్లాడు తూ ప్రతి ఒక్క రూ మొక్కలను నాటి,పెంచి పర్యావరణా న్ని కాపాడాలని కోరడం జరిగినది.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, పురుషులకు తాడు లాగుట ఆటలను నిర్వహించి, అందరూ కలిసి డొక్కా సీతమ్మ మధ్యా హ్న సహ పంక్తి భోజనంచేయడం జరిగినది.ఈకార్య క్రమంలో పాఠశాల దాత, టిడిపి నాయకు లు నారాయణ రాజు పరిశీలకులు మణి పాఠశాల ఉపాధ్యాయులు లింగమూర్తి, గోవిందు, మోహన్, రామకృష్ణ, విజయశ్రీ, మనోహర రాణి, చంద్రశేఖర్, నాగముణి కృష్ణ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 10:**
చౌడేపల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ ప్రోగ్రాం కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్ ప్రారంభించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థుల చదువుకు నిలిచి పోకుండా బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించడానికి ప్రభుత్వం ఎన్నో ఉచిత పథకాలు విద్యార్థులకు అందిస్తున్నాయి, తల్లికి వందనం పథకం కింద 15000 తల్లుల ఖాతాలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్టు విద్యా శక్తి ద్వారా మద్రాసు వారిచే క్లాసులు అందిస్తున్నాయి. ఇవన్నీ విద్యార్థులు చక్కగా ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని తెలియజేశారు. అనంతరం తల్లులకి విద్యార్థుల ప్రోగ్రెస్కారులు చూపించి పిల్లలచే తల్లిలకు వందనం కార్యక్రమం నిర్వహించారు. పేరెంట్స్ ముఖ్య అతిథులుగా చౌడేపల్లి ఎంపీడీవో లీలా మాధవి మండల స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్ రెడ్డి ఎస్ఐ నాగేశ్వరరావు హాజరైనారు. ఎంపీడీవో మాట్లాడుతూ నేటి విద్యార్థులే బావి భారత పౌరులనీ తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏఈ మాట్లా డుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం కళాశాలలో కార్యక్రమానికి హాజరైన అందరికీ మధ్యాహ్నం భోజనాలు పెట్టి కార్యక్రమం ముగించడం జరిగింది.

## తెలుగుదేశం ప్రభుత్వంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నది... ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్

### ప్రతి గడపలో మంగళహారతులతో ఎంపీ ఎమ్మెల్యే కు ఘనస్వాగతం



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 10:**
తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నదని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు గురువారం ఎస్ఆర్పురం మండలం కటికిపల్లి పంచాయతీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో కటికపల్లి పంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్లి మీకు పెన్షన్లు అందుతున్నాయా తల్లికి వందనం వచ్చిందా మీ గ్రామానికి ఏమి అవసరమో ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు కావాలా అని గ్రామస్తులను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు అడిగి తెలుసుకున్నారు అలాగే ప్రతి గడపలో మంగళహారతులతో ఎంపీ ఎమ్మెల్యేకు పూల వర్షంతో ఘనస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, సాఫ్ట్వేర్ బాలు బి కే ఎన్ మునివర్ధ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు రుద్రప్ప నాయుడు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ,నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్, కటికపల్లి బాబు నాయుడు కటికపల్లి మాజీ సర్పంచ్ దీప వరదరాజులు, మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు పైనేని మురళి, బాలాజీ నాయుడు, కే యం రవి, ఆర్టిఏ జిల్లా అధ్యక్షుడు జయరాజ్, జగదీశ్వర్ నాయుడు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఇరగాలమ్మ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు..

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 10:**



ఎస్ఆర్పురంమండలం ములురు గ్రామంలో వెలసిన శ్రీ ఇరగాలమ్మ ఆలయంలో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు అలాగే అమ్మవా రికి శివలింగమునకు, నాగాలమ్మకు విశేష పౌర్ణాభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు అని ఆలయ ధర్మకర్త శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అలాగే గురు పౌర్ణమి ఉభయ దాత సిరిపి రెడ్డి గాయత్రి సిరిపిరెడ్డి శేఖర్ రెడ్డి వ్యవహరించారని తెలిపారు.

## కారిపాకం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం




**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,**
తిరుపతిజిల్లా వరదయ్యపాలెం మండలంలోని కారిపాకం జడ్పీ, హెచ్ఎస్ హైస్కూల్ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో కారిపాకం సర్పంచ్, ఆనంద్ ఎస్ఎంసి నెంబర్, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్కూల్ హెడ్మాస్టర్ ఆయన రవీంద్ర రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ముందుగా జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల చేతనృత్య ప్రదర్శనవేసి, తల్లిలచేత రంగోలి కాంపిటేషన్ను ప్రోగ్రాంని ఏర్పాటు చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, గెలిచిన విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం పిల్లలకు తల్లల గొప్పదనంతో పాటు తల్లికివందనం పథకం గురించి తెలియజేసేలా హైస్కూల్ స్టేజ్ ప్రాంగ ణంలో ఏర్పాటుచేసిన తల్లివందనం బాలికలు గూరించి అధికారులు,ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ విద్యార్థి విద్యార్థుల తల్లిదం డ్రుల స్పష్టంగా. విద్యార్థుల విద్యాప్రగతి,అభిరుచి, ప్రవర్తన, ఆరోగ్యంహాజరు మొదలైన అంశాలతో కూడిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు.వారి మార్కులను అడిగి తెలుసుకున్నారు.వారి తల్లి దండ్రులతో మాట్లాడారు. అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇంకా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్కు గైర్హాజరైన విద్యార్థులకు సంబంధించి తల్లిదండ్రులకు ఆగష్టు నుంచి మెసేజ్ రూపంలో తెలియజేయజేస్తామని హై స్కూల్ హెడ్మాస్టర్ తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారిపాకం సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు తదుపరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు.. ఇంక మీ డ్రామాలు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ప్రభుత్వానికి సూటిగా పలు ప్రశ్నలు సంధించారు. ఇదే సమయంలో పిచ్చి రాతలు రాసిన పచ్చ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

1. చంద్రబాబు.. మీరు, మీ ఈనాడు, మీ ఆంధ్రజ్యోతి, మీ టీవీ-5లు సహా మీకు కొమ్ముకాస్తున్న ఎల్లోమీడియా మరింతగా దిగజారిపోయారు. నిన్న బంగారుపాళ్యంలో రైతులకు సంఘీభావంగా నా పర్యటనకు, మీరు ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందలమందిని నోటీసులతో నిర్బంధించినా, అణచివేతకు దిగినా, చివరకు లాఠీఛార్జి చేసినా, వెరవక వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా, తమగోడు చాటుతూ హాజరయ్యారు. ప్రభుత్వ తీరుపట్ల రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రం మొత్తం చూసింది. ఇదే సందర్భంలో కొంతమంది రైతులు, తమకు తీవ్ర నష్టం వచ్చినా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని, ఈ దేశం దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో రోడ్లపై మామిడికాయలు వేసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది నేరమన్నట్టుగా, రైతులను, వారి తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాన్ని పట్టుకుని రౌడీషీటర్లుగానూ, అసాంఘిక శక్తులుగానూ, దొంగలుగానూ చిత్రీకరిస్తూ వ్యాఖ్యానాలు చేస్తూ, మరోవైపు వక్రీకరిస్తూ తప్పుడు రాతలు మీ ఈనాడులో, మీ ఎల్లోమీడియాలో రాయించడం మీకే చెల్లింది. తప్పుడు వక్రీకరణలతో ఇలా మాట్లాడ్డం వ్యవసాయం పట్ల, రైతు సమస్యల పట్ల మీకు, మీ ప్రభుత్వానికి, మిమ్మల్ని భుజానమోస్తున్న మీ ఎల్లోమీడియాకు ఉన్న తేలికతనానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏమైనా ఉంటుందా? చంద్రబాబుగారు మీరు పాలకుడని చెప్పుకోవడానికి మీకు సిగ్గు ఉండాలి? పత్రికలు, టీవీలు అని చెప్పుకోవడానికి మీ ఎల్లోమీడియాకు సిగ్గు ఉండాలి?

2. 2.2లక్షల ఎకరాల్లో 6.5 లక్షల టన్నుల పంట, 76 వేల రైతు కుటుంబాలకు చెందిన సమస్య ఇది. గత 2 నెలలుగా మామిడి తోటల్లోనూ, ర్యాంపులవద్దా, ఫ్యాక్టరీల ముందు, పండిన పంటను కొనేవాడులేక రైతులు పారబోస్తున్నారు. ఇలాంటి ఘటనలకు మనమంతా సాక్షులమే. మరి వీళ్లంతా మీ కంటికి రౌడీలు, దొంగలు, అసాంఘిక శక్తులు మాదిరిగానే కనిపిస్తున్నారా? కష్టాల్లో ఉన్న రైతులకు చేదోడుగా మీరు ఉండకపోగా, ఒక బాధ్యత గల ప్రతిపక్షంగా మేం రైతుల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నంచేస్తే, ఆ కార్యక్రమంపై మీరు చేస్తున్న వెకిలి వ్యాఖ్యలు, రాస్తున్న వెకిలి రాతలు, వక్రీకరణలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

3. మీ సిద్ధాంతం ప్రకారం చూస్తే ఇకపై రాష్ట్రంలో తమకు అన్యాయం జరిగిందని రోడ్డెక్కే ప్రతి రైతూ, ప్రతి యువకుడూ, ప్రతి నిరుద్యోగి, ప్రతి మహిళా, ప్రతి ఉద్యోగీ, వారికి అండగా నిలబడేవాళ్లంతా మీదృష్టిలో రౌడీలు, అసాంఘిక శక్తులు, దొంగలు... అంతేకదా చంద్రబాబుగారూ..! అంతేకాదు, అసలు వీరికి ఏ ఒక్కసమస్యాలేదని, అన్ని హామీలూ మీరు తీర్చేశారని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అందుకొని ఆనందంతో వీరంతా కేరింతలు కొడుతున్నారనే కదా మీ వక్రభాష్యం. తమకు ధరలేదని ఆందోళన చేసిన మిర్చి రైతులు, ధాన్యం రైతులు, కోకో రైతులు, పొగాకు రైతులు.. వీళ్లందరూ బాగున్నారని, మంచి రేట్లు వచ్చినా, వీళ్లందరూ అసాంఘిక శక్తులు కాబట్టి వీరు రోడ్లు ఎక్కారనేగా మీ ఉద్దేశం. ఇదేం పద్ధతి, ఇదేం విధానం చంద్రబాబుగారూ..?



4. మామిడి రైతులు కష్టాల్లో లేకపోతే, రైతులు పంటను తెగనమ్ముకోకపోతే, మీరు ఎంతమేర అమలు చేశారన్న విషయం పక్కనపెడితే, కిలోకు రూ.4లు ప్రభుత్వం నుంచి ఇస్తామన్న ప్రకటన ఎందుకు చేశారు? ఫ్యాక్టరీలు కిలో రూ.8ల చొప్పున కొనుగోలు చేయాలని దొంగ ఆదేశాలైనా ఎందుకు జారీచేశారు? కర్ణాటకలో కిలో రూ.16ల చొప్పున కనీస ధరకు కొనుగోలుచేస్తామని కేంద్ర ప్రభుత్వం, మీ ఎన్డీయేలోనే ఉన్న జేడీఎస్ పార్టీ నాయకుడు కుమారస్వామికి లేఖ ఎందుకు రాసింది? బంగారుపాళ్యంలో నా పర్యటన కార్యక్రమం ఖరారుకాగానే మీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు?. దాని అర్థం రైతులు నష్టపోతున్నట్టే కదా? మరి రైతులు నష్టపోయినట్టు ఓవైపు మీరు అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని రైతుల పక్షంగా మేం ఎత్తిచూపితే మళ్లీ ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఏంటి? ఈ ఆంక్షలు ఎందుకు?

**ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఆగ్రహాన్ని రాష్ట్రం మొత్తం చూసింది: వైఎస్ జగన్**

5. వైయస్సార్‌సీపీ హయాంలో రైతులకు ఏరోజు ఇలాంటి కష్టం రాలేదు. గతేడాది కూడా కిలో మామిడికి రూ.25-29ల ధర వచ్చింది. మరి మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎందుకు ధరలు పడిపోయాయి? ప్రతి ఏటా మే 10-15తేదీల మధ్య తెరవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను, ఈ ఏడాది ఆ సమయానికి ఎందుకు తెరవలేదు? ఒక నెలరోజులు ఆలస్యంగా ఎందుకు తెరిచారు? అవికూడా కొన్ని మాత్రమే ఎందుకు తెరిచారు? సకాలానికి ఫ్యాక్టరీలు తెరవకపోయినా చంద్రబాబుగారూ మీరు ఎందుకు పట్టించుకోలేదు, ఒకేసారి సరుకు వచ్చేలా చేయడంద్వారా ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కలిగించినట్టు కాదా? మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు%ఔా% ఇలా మీవాళ్లకు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఇదంతా చేయడంలేదంటారా? మీరు ఇస్తానన్న రూ.4లు ఎంతమంది రైతులకు ఇచ్చారు? ఎంతమంది రైతులకు రూ.8ల చొప్పున ఫ్యాక్టరీలు చెల్లించాయి? ఇదికూడా నిరుడు సంవత్సరం వైయస్సార్‌సీపీ పాలనతో పోలిస్తే ఎక్కడ రూ.29ల రేటు, ఎక్కడ ఈరోజు అమ్ముకుంటున్న రూ.2.5/3లు కేజీకి. దీన్ని నిలదీసే కార్యక్రమాన్ని ప్రతిపక్షనేతగా, రైతుల పక్షాన నిన్న బంగారుపాళ్యంలో నేను చేస్తే, మీ దగ్గర సమాధానాలు లేక రైతులు మీద, మామీద తప్పుడు మాటలు మాట్లాడతారా? తప్పుడు వక్రీకరణ రాతలు రాస్తారా?

6. చంద్రబాబుగారూ.. మీరు వచ్చిన తర్వాత వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, ఉల్లి, చీనీ, కోకో, పొగాకు, చివరకు మామిడి%ఔా% ఇలా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదన్నది వాస్తవం కాదా? గట్టిగా ప్రశ్నిస్తే, డ్రామాలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మిర్చిరైతులకు ధరలు రావడంలేదని గగ్గోలు పెడితే, కేంద్రంచేత కొనిపిస్తానంటూ డ్రామా చేశారు. చివరకు ఒక్క కిలో అయినా కొన్నారా? ఒక్క రూపాయి అయినా ఖర్చుపెట్టారా? టొబాకో రైతులు ఆందోళన చేస్తే, ఇంకో డ్రామా చేస్తూ, ప్రకటనలు చేయిస్తున్నారు. చిత్తశుద్ధితో మీరు వ్యవహరించారా?

7. మా ప్రభుత్వం ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలు కాక ఇతర పంటల కొనుగోలు విషయంలో రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టి రూ.7,800 కోట్లు ఖర్చు చేశాం. రైతులు నష్టపోతున్నా మీరెందుకు ఆ పనిచేయడం లేదు? ఏ పంటకు ఏ ధర ఉందనే దానిపై ఆర్బీకేల్లో రియల్ టైం మానిటరింగ్ చేసే %జవీ-ఞ్రా% ఏమైంది?

8. గత ఏడాది మీరు ఇస్తానన్న రైతు భరోసా రూ.20వేలు ఇవ్వలేదు, జూన్ 21 ఇస్తానని చెప్పి, జులై రెండోవారం అవుతున్నా ఇప్పటికీ, ఈ ఏడాదికూడా దాని గురించి ప్రస్తావించడంలేదు. సీజన్ మొదలై వారాలు గడుస్తున్నా పరిస్థితి అగమ్యగోచరమే. మా హయాంలో మే నెల చివరికల్లా రైతులకు పెట్టుబడి సహాయం వారి చేతికి అందేది.

9. వరదలు వచ్చినా, కరువులు వచ్చినా సమయానికే సీజన్ ముగిసేలోగా ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చే మా విధానాన్ని గాలికి వదిలేశారు. ఉచిత పంటలబీమాను పూర్తిగా ఎత్తేశారు, ఆర్బీకేలను, ఇ-క్రాప్ విధానాన్ని, గ్రామంలోనే నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు సప్లై చేసే వ్యవస్థను, విత్తనం నుంచి పంటల కొనుగోలు వరకూ రైతును చేయిపట్టుకుని నడిపించే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. టెస్టింగ్ ల్యాబ్స్‌ను నాశనం చేస్తున్నారు. ఇలా ప్రతిదశలోనూ రైతుకు తోడుగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారు. వీటిని ప్రశ్నిస్తే, మీ వైఫల్యాలను ఎత్తిచూపితే మాపైన, ఆందోళన చేస్తున్న రైతులపైనా అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోండి చంద్రబాబుగారూ..! రైతులకు తోడుగా నిలబడే కార్యక్రమాలు చేయండి.

# వేమిరెడ్డికి కలిసి రాని రాజకీయాలు

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకత ఉంది. ఆయన రాజకీయాల్లోకి రాకముందు నుంచి స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు జిల్లాల్లో అనేక గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా ఆరోగ్యం విషయంలో కూడా ప్రజలకు అండగా నిలిచే కుటుంబంగా పేరు తెచ్చుకుంది. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు, చేసిన పనులు ఆయనకు మంచి పేరును తెచ్చి పెట్టాయి. అలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మాత్రమే బద్నాం అవుతుంది. రాజకీయాల్లోకి వస్తే అంతే. ఎంత సేవ చేసినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వేమిరెడ్డి కాదు.. ఎంతటి వారికైనా విమర్శలు తప్పవు. అలాంటి పరిస్థితుల్లోనే ప్రస్తుతం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం ఉంది. రాజకీయాల్లోకి రాకముందు నెల్లూరు జిల్లాకు మాత్రమే వీరు సుపరిచితం. ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం, చేయి చాచిన వారికి లేదనకుండా గుప్త దానాలు చేయడం వేమిరెడ్డి కుటుంబానికి అలవాటు. అలాంటిది సహజంగానే డబ్బు ఎక్కువై, సేవా నిరతితో జనానికి దగ్గర కావడంతో రాజకీయాల్లోకి రావాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్ష తొలుత వైసీపీ నెరవేర్చింది. ఆర్థికంగా బలవంతుడైన, సామాజికవర్గంగా శక్తివంతుడైన వేమిరెడ్డిని తొలుత వైసీపీ గుర్తించి రాజ్యసభ సభ్యుడిగా చేసింది. అయితే 2024 ఎన్నికలకు ముందుకు వేమిరెడ్డికి రాజకీయాలపై మరింత మక్కువ పెరిగింది. నెల్లూరు జిల్లాపై తన దైన ముద్ర ఉండాలని, తాను శాసించాలని భావించారు. అందుకే కొన్ని సీట్లు ఆశించారు. కానీ జగన్ మాత్రం అందుకు అంగీకరించలేదు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లారు. నిజానికి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు బలమైన నేత టీడీపీ నేత ఎవరూ లేరు. నెల్లూరు జిల్లా వైసీపీ?కి కంచుకోట కావడంతో ఆ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకోవడం కష్టంగా మారింది. 2024 ఎన్నికలకు ముందు వరకూ నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పార్టీ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. తాను మరోసారి సర్వేపల్లి నుంచి పోటీ చేస్తానని ఆయన చెప్పడంతో పార్లమెంటు అభ్యర్థి కోసం టీడీపీకి పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి రాక పార్టీకి ప్లస్ అయింది. టీడీపీలోకి వస్తూనే తాను నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడిగా పోటీ చేశారు. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ సూపర్ విక్టరీని సాధించింది. ఇద్దరూ గెలిచారు. అప్పటి నుంచి వేమిరెడ్డి కుటుంబంపై వివాదాలు ప్రారంభమయ్యాయి. అప్పటి వరకూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లే కుటుంబం వీధిలోకి రావడానికి రాజకీయాలే కారణమన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఉంటే ప్రత్యర్థులు వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడరు. రాజకీయాలు ఒక బురద అని తెలిసి కూడా అందులో కాలు మోపడమే వేమిరెడ్డి కుటుంబం చేసిన తప్పులా కనిపిస్తుంది. మరి ఆ బురదను కడుక్కోవాలే తప్ప మరేమీ చేయలేని పరిస్థితి ఎవరికైనా ఉంటుంది.

# జగన్ పర్యటనలు ఎలా మారుతున్నాయి

**తిరుపతి :** వైసీపీ అధినేత జగన్ పర్యటనలు అంటేనే టెన్షన్ మధ్య సాగుతున్నాయి. నిజానికి ఇది కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాదు స్థానిక పోలీసులకు కూడా తలనొప్పిగా తయారయింది. జగన్ జిల్లాలకు వస్తున్నారంటే పోలీసులతో పాటు సిబ్బంది కూడా భయపడిపోతున్నారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని హెచ్చరికలుచేసినా బేఖాతరు చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ వివిధ వర్గాల సమస్యలపై జిల్లాలను పర్యటిస్తున్నారు. అయితే ఆయన పర్యటనలు వరసగా వివాదం అవుతుండటం, ఏదో ఒక అనుకోని ఘటనలు జరుగుతుండటంతో శాంతిభద్రతల సమస్యగా మారుతుంది. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జరగాల్సిన నష్టం రిగిపోతూనే ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీకి సమస్యలను అడ్రస్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అధికారంలో ఉన్నప్పుడు కనపడని సమస్యలు అధికారం లేనప్పుడు కనిపిస్తాయి. అది చంద్రబాబుకు అయినా.. జగన్ కు అయినా అంతే. కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. ఏ మాత్రం అవకాశం ఉన్నా వెంటనే ప్రతిపక్ష నేతలు అక్కడకు వెళ్లి పరామర్శించి తాము ఉన్నామని ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తారు. నిజానికి ప్రతిపక్ష నేతలు ఎవరు ఎన్ని పర్యటనలు చేసినా ఆ సమస్యలు పరిష్కారం కావు. అధికారంలో ఉన్న పార్టీ మాత్రమే సమస్యలను పరిష్కరించేందుకు అవకాశముంటుంది. అది గిట్టుబాటు ధరలైనా? మరొకటైనా పవర్ లో ఉన్న పార్టీ స్పందిస్తేనే అనుకూలమైన నిర్ణయం వస్తుంది అది తెలిసినా ప్రజలు మాత్రం ప్రతిపక్ష నేతలు తమ వద్దకు వస్తే బాహ్య ప్రపంచానికి తెలుస్తుందని నమ్ముతారు. ఉదాహరణకు మిర్చి రైతుల సమస్యలపై గిట్టుబాటు ధరలు రావడం లేదని జగన్ గుంటూరు పర్యటనలు చేశారు. తర్వాత కొంత అధికార పార్టీలో హడావిడి కనిపించింది. ఆ సమస్య మళ్లీ ఇక కనిపించలేదు. ఇక పొగాకు కు మద్దతు ధర కల్పించాలంటూ రైతులు ఇబ్బందులు పడుతుండటంతో జగన్ పొదిల పర్యటన చేపట్టారు. తర్వాత కేంద్ర మంత్రి వచ్చి పొగాకు బోర్డును సందర్శించి వెళ్లారు. తర్వాత ఆ సమస్య పరిష్కారం అయిందో లేదో తెలియదు. ఇప్పుడు జగన్ బంగారు పాళ్యం పర్యటనలోనూ మామిడి రైతులు పరామర్శించారు. అయితే ఇది కూడా నాలుగు రోజుల తర్వాత అంతే. కానీ జగన్ పర్యటనల్లో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్యకర్తలు భారీగా తరలి వస్తుండటంతో పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. పొదిలి పర్యటనలో టీడీపీ కార్యకర్తలకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ జరిగింది. జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో ఒక వ్యక్తి మరణించడం కలకలం రేపింది. దీనిపై జగన్ తో పాటు పలువురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈరోజు తాజాగా బంగారుపాళ్యం ఘటనలో కార్యకర్తలు పోలీసుల లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడ్డారు. జగన్ పర్యటనలు కొన్ని రోజుల ముందు హైటెన్షన్ మధ్య కొనసాగుతుండటంతో పోలీసులకు తలనొప్పిగా తయారయ్యాయి. అలాగని పర్యటనలకు అడ్డు చెప్పలేరు. నిబంధనలు పెట్టినా అమలు కావు. మరి మరో నాలుగేళ్లు ఇలాగే కొనసాగాల్సిందేనా? అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

జగన్ ది విధ్వంస యాత్రే : అచ్చెన్నాయుడు

జగన్ పర్యటన సినిమాసెట్టింగ్ మాదిరిగాఉందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ లేని సమస్యను సృష్టించేందుకు జగన్ పర్యటనలు చేస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాల్లో 99 శాతం మామిడి కొనుగోళ్లు పూర్తయ్యాయన్న అచ్చెన్నాయుడు పరిష్కారం కోసం కాదు..ప్రచారం కోసమే వాళ్ల ఆరాటమని, జనసమీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. డబ్బులు ఖర్చు పెట్టి మరీ జనాలను తీసుకొస్తున్నారని అన్నారు. ఆరు కిలోమీటర్ల దూరంలో హెలిప్యాడ్‌కు అనుమతి కావాలన్నారని, వంద మీటర్ల దూరంలో అనుమతి ఇస్తామంటే ఒప్పుకోరని తెలిపారు. హెలిప్యాడ్ దగ్గరకు వచ్చి విధ్వంసం చేస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. క్రిమినల్ ఆలోచనలు, సెట్టింగ్‌లతోనే ఇలాంటి కార్యక్రమాలు చేశారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ నేతకు చెందిన పొలంలో పండిన మామిడి పండ్లను తెచ్చి రోడ్లపైకి పోసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు నటించారని, జగన్ విపక్షంలో ఉండి కూడా విధ్వంసాన్ని సృష్టించేలా ప్రవర్తిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్.. ఇది నా బాధ్యత: సీఎం చంద్రబాబు



-మొదటిపేజీ తరువాయి

పథకాలు తీసుకొచ్చానని.. రిజర్వేషన్‌లలో మహిళకు పెద్ద పీట వేశానని గుర్తుచేశారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం డబ్బులు ఇచ్చి చదువు చెప్పించే బాధ్యత తనది అని స్పష్టం చేశారు. నారా లోకేష్ విద్యా శాఖను ఏరికోరి మనస్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేసే బాధ్యత తనది అని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో నో వేకెన్సీ అని బోర్డులు పెట్టారని.. ఇది చూసి చాలా సంతోషంగా అనిపించిందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే అన్ని పాఠశాలల్లో కనపడాలని సీఎం అన్నారు.

**లోకేష్‌కు అభినందనలు..**

లీప్ యాప్‌ను తల్లిదండ్రులు డౌన్ లోడ్ చేసుకోవాలని... ఎవరైనా పిల్లలు స్కూల్‌కు డుమ్మా కొడితే పదిన్నర గంటలకే పేరెంట్స్‌కు మెసేజ్ వెళ్తుందన్నారు. లీప్ యాప్‌ను రూపొందించిన మంత్రి లోకేష్‌ను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. పిల్లల స్కూల్ బ్యాగ్‌లపై గత ప్రభుత్వంలో బొమ్మలు వేసుకున్నారని.. బడుల్లో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం స్కూల్స్‌లో మధ్యాహ్న బోజనం రద్దు చేసిందన్నారు. విద్యార్థి దశలో అన్నం పొట్లం కట్టుకొని వాగులు వంకలు దాటుకొని నడుచుకుంటూ బడికి వెళ్లే వాడినని గుర్తుచేసుకున్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని... సన్న బియ్యంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు ముఖ్యమంత్రి.

వాటికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్...

ఎవరైనా గంజాయి సాగు చేసినా అమ్మినా అదే వారికి చివరి రోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. గంజాయికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తల్లి పట్ల భక్తి భావం పెరగాలని తల్లికి వందనం పేరు పెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క టీచర్‌ను కూడా నియమించ లేదని విమర్శించారు. బాత్రూంలో ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేసి వేధింపులకు గురి చేశారని... వాటిని రద్దు చేశామని చెప్పారు. ఆగస్టు లోపల డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి టీచర్స్ బడికి వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. 1995 ఆగస్టు 15 తేదీన మిడ్ డే మీల్స్ కార్యక్రమం ప్రారంభించామని.. విద్యార్థులకు ప్రతిభా అవార్డ్స్ ఇచ్చామన్నారు. పిల్లలకు ఎకరా రెండు ఎకరాలు ఆస్తి ఇవ్వడం కాదని.. బాగా చదివిస్తే కుటుంబం, సమాజం బాగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను వారికి నచ్చిన కాలేజీలో చదువుకునేలా చూడాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## ఆ విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల్లో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్

**అమరావతి:** రాష్ట్రంలోని గిరిజన, ఎస్సీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేలా ఏపీ మంత్రి నారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐఐటీ, నీట్‌లో అతి కొద్దిమార్కుల తేడాతో సీట్లు సాధించలేకపోయిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల్లో ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ విషయంపై సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామితో నారాయణ చర్చించారు. ఈ ఏడాది 80 మంది విద్యార్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు నారాయణ తెలిపారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం అందించనున్నట్లు చెప్పారు. మెటీరియల్, బోధనా సిబ్బందిని నారాయణ విద్యాసంస్థలు ఉచితంగా అందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే పేద విద్యార్థులకు సహకారం అందిస్తోన్న నారాయణకు డోలా బాల వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## నా కుమారులను రక్షించండి.. మహిళ వినతి.. స్పందించిన పవన్

**అమరావతి :** ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్థిస్తే చాలు వెంటనే స్పందిస్తారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు ఉపముఖ్యమంత్రి. ఇప్పుడు తాజాగా ఓ మహిళ కష్టం చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ సీఎం. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇద్దరు కుమారులతో పాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.

## బాబు అదిరిపోయే స్కెచ్

-మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది. ప్రధానంగా జనసేన ఉభయగోదావరి తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా విజయం సాధించింది. ఆయా చోట్ల తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. దానిని కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి ఉత్తమం. జనసేన తో పాటు బిజెపికి సీట్లు కేటాయించే నియోజకవర్గాల్లో టిడిపి కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. అది పవన్ కళ్యాణ్ తో పాటు బిజెపి నాయకత్వానికి తెలుసు. అందుకే చంద్రబాబు ఆ రెండు పార్టీల నాయకత్వాలతో ఆలోచన చేస్తున్నారు. టిడిపి ఇన్చార్జ్ ల నియామకంపై కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల.. వారి సిఫారసు తోనే టిడిపి ఇన్చార్జిలను నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. మూడు పార్టీల మధ్య సమన్వయ లోపంతో రాజకీయంగా లబ్ధి పొందాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి వ్యూహంతో ఉంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది నేతలు కూటమి పార్టీల వైపు వెళ్లారు. వారు వచ్చే ఎన్నికల నాటికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని ఒక అంచనాలు ఉన్నాయి. పేరుకే వారి కూటమి పార్టీలో చేరారు కానీ.. అక్కడ విభేదాలు సృష్టించేందుకు వెళ్లారని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి వారి విషయాన్ని ముందే గ్రహించారు సీఎం చంద్రబాబు. వారిని వలస పక్షులతో పోల్చారు. అందుకే ఇప్పుడు టిడిపి ఇన్చార్జిల నియామకంలో.. ఆ రెండు పార్టీల అభిప్రాయాలను తీసుకొనున్నారు. మూడు పార్టీల శ్రేణుల మధ్య సమన్వయ సాధనకు.. ఎటువంటి లోపాలు తలెత్తకుండా ద్వితీయ శ్రేణి నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని చంద్రబాబు చూస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## కుప్పం పబ్లిక్ స్కూల్‌లో మెగాపేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 10:** విద్యార్థులు తమతల్లిదండ్రులకు గ్రామానికి రాష్ట్రానికి, బాగా చదువుకున్న మంచిపేరు తీసుకురావాలని మున్సిపల్ కమిష నర్ వి. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కుప్పం పబ్లిక్‌స్కూల్, కుప్పం జూనియర్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వంప్రతి ష్టాత్మకంగా నిర్వహించిన తల్లిదండ్రుల పేరెంట్స్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులుకమిటీ సమావేశాన్ని పండుగవాతావరణంలో నిర్వహించడం తనకు గర్వంగా ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు సరైన పద్ధతిలో చదువుతున్నారా లేదా అని పర్యవేక్షించాలని సూచించారు. తమ పిల్లలు టీవీలు,మొబైల్ ఫోన్లకు అంకితం కాకుండా చూడాలని వాటివల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని తెలిపారు. అనంతరం సామాజికసేవ నేపథ్యం(కార్పొ రేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి.ఎస్.ఆర్) ద్వారా ఐటిసి సంస్థకు చెందిన ప్రతినిధులు తమ సంస్థ తరఫున ఉదారంగా పాఠశాల విద్యార్థులకు పొడి చెత్త రీసైక్లింగ్ పై అవగాహనా కల్పించారు. కాగా ఈమెగా పేరెంట్స్ మీటింగ్ కమిటీ సందర్భంగా విద్యా ర్థులకు ఉపాధ్యాయులు క్రీడా పోటీలను నిర్వహించివారికి కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు,ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం పబ్లిక్ స్కూల్ చైర్ పర్సన్ శాంతనాగరాజ్, ప్రిన్సిపాల్ దమయంతి, ప్రియ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుప్రియ, లయన్స్ క్లబ్ కుప్పం అడ్వైసర్ మహేష్,ఐటీసీ సంస్థ ప్రతినిధులు సత్య శ్రీనివాస్, కుమారి, కుప్పంమున్సిపాలిటీ సిబంది. నవీన్ తాజ్, మౌనిక,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పండుగలా మెగా పేరెంట్స్ మీటింగ్

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 10:**



ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పం పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ మోహన్ సింగ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీడీపీ కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, పాఠశాల చైర్మన్ అల్లా బగష్, వైస్ చైర్మన్ రియాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను వివరించారు, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# 50 శాతం సుంకాలతో బ్రెజిల్‌పై అమెరికా రివెంజ్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు, తనను తిట్టినందుకు పన్నులేశారంటే బాగోదుగా.. అందుకే మరో సాకు వెతుక్కున్నారు ట్రంప్. నవ్విపోదురుగాక అన్నట్లే ఉంది ట్రంప్ వ్యవహారం. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోని వేధిస్తున్నారనే ఆరోపణలతో ఆ దేశంపై 50 శాతం సుంకం విధించారు. ఈమధ్యే అమెరికా విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం అదనపు సుంకం విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు. దీనికి బ్రెజిల్ ప్రెసిడెంట్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ఈ ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా గట్టి కౌంటర్ ఇచ్చారు. దీంతో ట్రంప్ ఇగో హర్ట్ అయింది. బ్రెజిల్‌పై విధించిన 50 శాతం సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. స్వేచ్ఛా ఎన్నికలపై బ్రెజిల్ దాడులు చేస్తోందని ఆరోపించిన ట్రంప్.. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. బోల్సోనారోపై జరుగుతున్న విచారణని నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై ఎంక్వయిరీ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అయితే కెనడా తర్వాత అమెరికాకు అతిపెద్ద ఉక్కు ఎగుమతిదారుగా ఉన్న బ్రెజిల్.. ట్రంప్ చర్యలను చట్టపరంగానే ఎదుర్కొంటామం టోంది. మరోవైపు.. బ్రెజిల్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం బోల్సోనారోకు మద్దతు ప్రకటించింది. బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు అమెరికాకు బలమైన భాగస్వాములని ఓ ప్రకటన విడుదల చేసింది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గు చేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవపరచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ



ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది. 2020లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్‌లో జరుగుతున్న విచారణలో కుట్ర నిజమని తేలితే శిక్ష పడుతుంది.

### మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 2.0 లో పాల్గొన్న

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ : కంచర్ల శ్రీకాంత్

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై10:** రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, యువనేత, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సూచనలతో కుప్పం నియోజకవర్గం శాంతిపురం మోడల్ స్కూల్, కుప్పం మండల పరిధిలోని గరిగిచినేపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 2.0 లో పాల్గొనడం జరిగింది. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచించి కార్పొరేట్ స్థాయిలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో మొదటి మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు చే మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ద్వారా విద్యార్థుల చదువుల్లో పురోగతి సాధ్యపడుతుందని ఎంతో ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని, విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతపై ప్రసంగించడం జరిగింది.



# చెత్త ఆటకు భారీమూల్యం.. తొమ్మిదేళ్లలో 'బ్లూ టైగర్స్'కు అత్యల్ప ర్యాంక్!

ఈమధ్య కాలంలో చెత్త ఆటకు భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు భారీ మూల్యం చెల్లించుకుంది. ఫిఫా వరల్డ్ ర్యాంకింగ్స్‌లో మరింత వెనకబడింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఆరు స్థానాలు కోల్పోయింది. గురువారం ఫిఫా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో 'బ్లూ టైగర్స్' 133వ ర్యాంక్‌లో నిలిచింది. ఈ తొమ్మిదేళ్లలో టీమిండియా ఇంత తక్కువ ర్యాంక్‌కు దిగజారడం ఇదే మొదటిసారి. 2016లో 135వ ర్యాంక్ ఇప్పటివరకూ మన జట్టుకు అత్యల్ప ర్యాంక్‌గా ఉంది. గురువారం అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య విడుదల చేసిన ర్యాంకిగ్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాలో అగ్రస్థానంలో ఉండగా.. స్పెయిన్, ఫ్రాన్స్, ఇంగ్లండ్, బ్రెజిల్ జట్లు టాప్ -5లో కొనసాగుతున్నాయి. నిరుడు వందలోపు ర్యాంక్ సాధించిన భారత జట్టు.. ఈ సీజన్‌లో మైదానంలో తీవ్రంగా నిరాశపరుస్తోంది. సీనియర్ ఆటగాడు సునీల్ ఛెత్రీ వీడ్కోలు పలకడం, కోచ్ మనొలో మర్కెజ్‌పై వేటు కారణంగా జట్టు ప్రదర్శన పాతాళానికి చేరింది. జూన్ 4న థాయ్‌లాండ్‌తో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో టీమిండియా 0-2తో ఓటమి పాలైంది. ఆసియా కప్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో మరీ దారుణంగా తమకంటే తక్కువ ర్యాంక్ జట్టైన హాకాంగ్ చేతిలో 0-1తో పరాజయం మూటగట్టుకుంది. ఈ సీజన్‌లో బ్లూ టైగర్స్ పేలవ ప్రదర్శన కారణంగా సునీల్ ఛెత్రీ యూటర్న్ తీసుకొని జట్టుతో కలిశాడు. అతడి రాకతో జట్టు ఆత్మస్థైర్యం పెరనుంది. అక్టోబర్‌లో జరుగబోయే ఆసియా క్వాలిఫయర్స్‌లో సింగపూర్‌తో భారత్ తలపడనుంది.



## టీమిండియాతో టెస్టు సిరీస్.. ఇంగ్లండ్ జట్టులో ముగ్గురు భారత సంతతి ఆటగాళ్లు

భారత అండర్-19 జట్టుతో జరిగిన ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌ను 2-3 తేడాతో కోల్పోయిన ఇంగ్లండ్ యువ జట్టు.. ఇప్పుడు టెస్టు సిరీస్‌లో తలపడేందుకు సిద్ధమైంది. భారత్-ఇంగ్లండ్ అండర్-19 జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల యూత్ టెస్టు సిరీస్ జూలై 12 నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రమంలో మొదటి టెస్టు కోసం తమ జట్టును ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టు కెప్టెన్‌గా వార్విక్‌షైర్‌కు చెందిన హంజా షేక్ ఎంపికయ్యాడు. గతేడాది శ్రీలంక పర్యటనలో ఇంగ్లండ్ జట్టును హంజా షేక్ లీడ్ చేశాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా టూర్‌కు దూరంగా ఉన్న షేక్.. తిరిగి మళ్లీ జట్టులోకి పునరాగమనం చేశాడు. ఇక అతడి డిప్యూటీగా తంజీమ్ అలీ వ్యవహరించనున్నాడు. ఈ జట్టులో ఇంగ్లండ్ దిగ్గజాలు ఆండ్రూ ఫ్లింటాఫ్, మైఖేల్ వాన్ కుమారులు రాకీ ఫ్లింటాఫ్, ఆర్చీ వాన్ చోటు దక్కించుకున్నారు. భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రాకీ ఫ్లింటాఫ్ ఆకట్టుకున్నాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఒక సెంచరీ, అర్ధ సెంచరీతో సహా 222 పరుగులు చేశాడు. దీంతో టెస్టు జట్టులో కూడా అతడి స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. దర్హామ్ ఎడమచేతి వాటం పేసర్ జేమ్స్ మింటోకు కూడా సెలక్టర్లు ఛాన్స్ ఇచ్చారు. అదేవిధంగా ఈ 15 మంది సభ్యుల జట్టులో భారత సంతతికి చెందిన ఆర్యన్ సావంత్, ఎక్ష్ సింగ్, జై సింగ్‌లకు చోటు దక్కింది. ఇక ఈసిరీస్ కోసం భారత జట్టును బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది.



**భారత అండర్-19 జట్టు**

ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్‌సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్, ఆర్ ఎస్ అంబ్రిష్, సింగ్‌క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధాజిత్ మోల్ రాఘవ్, ప్రణమ్‌జ ెత్ గుహ, ప్రణమ్‌జెత్ గుహ, డి. దీపేష్, నమన్ పుష్పక్

**ఇంగ్లండ్ అండర్-19 జట్టు**

హంజా షేక్ (వార్విక్‌షైర్ - కెప్టెన్), తజీమ్ అలీ (వార్విక్‌షైర్), జయద్న్ డెన్లీ (కెంట్), రాకీ ఫ్లింటాఫ్ (లాంకాషైర్), అలెక్స్ ఫ్రెంచ్ (సర్రే), అలెక్స్ గ్రీన్ (లీసెస్టర్‌షైర్), జాక్ హెూమ్ (వర్సెస్టర్‌షైర్), బెన్ మాయెస్ (హాంప్‌షైర్), సెబాస్టియన్ మోర్గాన్ (హాంప్‌షైర్), జేమ్స్ మింటో (డర్హామ్), థామస్ రెవ్ (సోమర్‌సెట్), ఆర్యన్ సావంత్ (మిడిల్‌సెక్స్), ఏకాంష్ సింగ్ (కెంట్), జయ్ సింగ్ (యార్క్‌షైర్), ఆర్చీ వాన్ (సోమర్‌సెట్)


## తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలకు విశేష స్పందన....



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై10 :** రాష్ట్రవ్యాప్తంగా గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0లో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రాగ శ్రీదివ్య జ్ఞాన పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండలంలోని అన్ని పాఠశాలల్లో నిర్వహించిన ఈ సమావేశా నికి విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో ఈ ఆత్మీయ సమావేశానికి హాజరైనా రు.ఇందులో భాగంగా ఈ కార్యక్రమాలకు వీకోట పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ సోమశేఖర్ రెడ్డి,అమ్యాక్ట్స్ అధినేత దశ రథ రెడ్డి,మండల టిడిపిపార్టీ అధ్యక్షుడు రంగనాథ్ ముఖ్యఅతిథులుగావిచ్చేశారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి మరియు రాజశ్రీ దివ్యజ్ఞాన పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రఘుపతి గార్లు విద్యార్థి దశ యొక్క విశిష్టతనుగొప్పగా విద్యార్థులకు,తల్లిదండ్రులకు తెలియజే శారు. అనంతరం సిఐ మాట్లాడుతూ విద్యార్థులు విద్య పైన దృష్టి వహించి సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలియజేసినారు.రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపైన ప్రత్యేక శ్రద్ధవహించిందని ప్రతి ఒక్క విద్యార్థి ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ముందుకెళ్లాలన్నారు. మనిషి జీవితానికి విద్యయొక్కప్రాధా న్యతను దశరథ రెడ్డి వివరించారు. స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎంపీడీవో ఈశ్వరన్ పాల్గొని ఈ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను ప్రభుత్వ ఉద్దేశాన్ని తెలియ జేశారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని వీకోట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి పి యన్ లక్ష్మి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లికివందనం, మధ్యాహ్న భోజన పథకంలో తీసుకొచ్చిన మార్పులు,ఉచిత విద్యా సామాగ్రి తదితర విషయాలను విద్యా ర్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపాధ్యా యులు తెలియజేశారు

## కుప్పంలో జర్నలిస్టుల నిరసన

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 10:**



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యం పర్యటన సందర్భంగా విలేకరిపై దాడిని నిరసిస్తూ గురువారం కుప్పంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కడ కార్యాలయం వద్ద నుంచి అర్బన్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. జర్నలిస్టుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలంటూ నినాదాలు చేస్తూ డీఎస్పీ పార్థసారధికి ఫిర్యాదు చేశారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143